www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 28 ఫిబ్రవరి 2024
5
అన్నమయ్య

ఎన్నికల్లో కమిటీలే కీలకం

ప్రజాశక్తి- రాయచోటి

ఎన్నికల వ్యయ పర్యవేక్షణ కమిటీ, ఎంసిఎంసి కమిటీలు ఎన్నికలలో కీలకపాత్ర పోషిస్తాయని మాస్టర్ ట్రైనర్ గుర్రప్ప పేర్కొన్నారు. మంగళవారం ఉదయం స్థానిక రాయచోటి కలెక్టరేట్‌లోని స్పందన హాల్‌లో ఎన్నికల వ్యయ పర్యవేక్షణ కమిటీ, ఎంసిఎంసి కమిటీలలో పని చేయబోయే అధికారులు, సిబ్బందికి, నోడల్ అధికారి (శిక్షణ) ధనలక్ష్మి ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గుర్రప్ప మాట్లాడుతూ ఎన్నికలలో పోటీ చేయబోయే అభ్యర్థుల ఖర్చు గరిష్ట పరిమితిని భారతదేశ ఎన్నికల కమిషన్ నిర్ణయిస్తుందన్నారు. ప్రతి అభ్యర్థి ఖర్చులను వ్యయ పర్యవేక్షణ కమిటీ నిశితంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఎంసిఎంసి కమిటీ గురించి మాట్లాడుతూ ఎన్నికలలో పోటీ చేయబోయే అభ్యర్థులు, ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియాలను తమ ప్రచారాలకు వాడుకుంటారన్నారు. ఎన్నికల సమయంలో మీడియాను పర్యవేక్షించి స్వేచ్ఛాయుత ఎన్నికల నిర్వహణకు ఎంసిఎంసి కమిటీ ముఖ్యమైన పాత్ర పోషిస్తుందన్నారు. శిక్షణా కార్యక్రమంలో జిల్లా ఆడిట్ అధికారి నాగరాజు, జిల్లా కోపరేటివ్ ఆడిటర్ అధికారి చంద్రశేఖర్ రెడ్డి, వివిధ అసెంబ్లీ నియోజకవర్గాల ఆడిట్ అధికారులు, సమాచార, పౌర సంబంధాల శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటర్ విద్యార్థులు కేంద్రానికి వెళ్లడమే
పెద్ద 'పరీక్ష'

- 28 కిలోమీటర్ల దూరం ప్రయాణించాలి
- రోజూ ఒక్కో విద్యార్థికి రూ.150 ఖర్చు
- తోడుగా వెళ్తే అదనపు భారం తప్పదు
- విద్యార్థులతో జగన్ సర్కార్ ఆటలు

ప్రజాశక్తి-గాలివీడు

జిల్లాలోని గాలివీడుకు చెందిన ఇంటర్మీడియట్ విద్యార్థులకు రాయచోటిలో పరీక్ష కేంద్రం కేటాయించారు. పరీక్ష కేంద్రానికి విద్యార్థులు వెళ్లాంటే 28 కిలోమీటర్లు ప్రయాణించాలి. పరీక్ష కేంద్రానికి ప్రతి రోజూ వెళ్లి రావాలంటే తడిస మోపెడుతోంది. ఐదేళ్ల క్రితం గాలివీడులోనే పరీక్ష కేంద్రం ఉంటేది. రాజకీయ పార్టీలకు చెందిన రెండు ప్రయివేటు కళాశాలలు ఉన్నాయి. వారిని ఉద్దేశించే సెంటర్‌ను రద్దు చేశారనే ప్రచారం ఉంది. ప్రభుత్వానికి చెందిన కస్తూర్బా గాంధీ గురుకుల కళాశాల ఉన్నా కూడా రాజకీయంతోనే సెంటర్ లేకుండా పోయింది. రాజకీయ విభేదాలు విద్యార్థులపై రుద్దుతున్నట్లయింది. గాలివీడులో 1990 నుంచి ఆర్‌ఆర్ జూనియర్ కళాశాలను ప్రారంభించారు. అప్పటి నుంచి ఐదేళ్ల క్రితం వరకు ఆ కళాశాలలోనే సెంటర్ కొనసాగుతూ ఉండేది. ఆ తర్వాత కెజిబివి, ఎంఎస్‌ఆర్ జూనియర్ కళాశాలలు వెలిశాయి. ఆ మూడు కళాశాల నుంచి ప్రస్తుతం 186 మంది విద్యార్థులు ఇంటర్ పరీక్షలు రాయనున్నారు. మార్చి ఒకటో తేదీ నుంచి 14వ తేదీ వరకు ఇంటర్ మొదటి సంవత్సర పరీక్షలు ఉంటాయి. ఇంటర్ రెండో సంవత్సర పరీక్షలు మార్చి రెండో తేదీ నుంచి 15వ తేదీ వరకు ఉంటాయి. వీరందరికీ రాయ చోటి జిల్లా కేంద్రంలోని ఎనిమిది సెంటర్లను కేటాయించారు.

దూరంగా పరీక్ష కేంద్రం

విద్యార్థులు పరీక్ష రాసేందుకు జిల్లా కేంద్రానికి శివారులో ఉన్న సాయి ఇంజినీరింగ్ కళాశాలను కేంద్రంగా ఎంపిక చేశారు. విద్యార్థులు 28 కిలోమీటర్లు ప్రయాణం చేసి పరీక్ష కేంద్రానికి చేరాలంటే ఇబ్బందులు పడే అకాశం ఉంది. ఆర్‌టిసి బస్టాండ్ నుంచి సాయి ఇంజినీరింగ్ కళాశాల నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. ప్రతి సంవత్సరం ఇంటర్ విద్యార్థులకు మండల కేంద్రంలో సెంటర్లు ఏర్పాటు చేయకపోవడంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పదవ తరగతి పరీక్షలకు మండల కేంద్రంలో మూడు సెంటర్లున్నాయి. ఇంటర్ పరీక్షలు వచ్చే సమయానికి 28 కిలోమీటర్ల దూరంలో ఉన్న రాయ చోటి జిల్లా కేంద్రంలో పరీక్షలు పరిస్థితి నెలకొంది. ప్రతి ఏడాదీ విద్యార్థులతో ప్రభుత్వం ఆటలాడుతోంది.

పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయాలి

జిల్లా అధికారులు గాలివీడులో పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయాలి. మండల కేంద్రంలో పరీక్ష కేంద్రం ఉంటే సౌక ర్యంగా ఉంటుంది. రోజూ 28 కిలోమీటర్లు వెళ్లాంటే ఇబ్బం దిగా ఉంటుంది. తల్లిదండ్రులపై భారం రాకుండా చూడాలి. ప్రభుత్వం స్పందించి పరీక్ష కేంద్రం ఏర్పాటు చేస్తే సౌకర్యంగా ఉంటుంది.

- షేక్ ముషీరా, ఇంటర్ విద్యార్థి, గాలివీడు.

పరీక్షకు వెళ్లాంటే ఇబ్బంది

పరీక్ష రాసేందుకు జిల్లా కేంద్రమైన రాయచోటికి వెళ్లాంటే ఇబ్బందిగా ఉంటుంది. తమతో పాటు కుటుంబ సభ్యులు రావాల్సి వస్తుంది. మండల కేంద్రంలో పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయాలి. రోజూ పరీక్ష కేంద్రానికి వెళ్లి రావాలంటే రూ.500 వరకు ఖర్చవుతుంది.

- చరిత, ఇంటర్, విద్యార్థి, అరవీడు.

రోజూ ఒక్కో విద్యార్థికి రూ.150 ఖర్చు

విద్యార్థులు పరీక్షకు వెళ్లాంటే భారంగా మారింది. బస్సు ఛార్జీ రూ.వంద, ఆటో ఛార్జీ రూ.50 కలుపుకుంటే ఒక్కొక్క విద్యార్థికి రోజుకు రూ.150 ఖర్చవుతుంది. యువకులైతే ఒకరే పోయి పరీక్ష రాసి రావచ్చు. విద్యార్థినిలు అయితే తల్లీతో తండ్రితో అక్కచెల్లు అన్న తమ్ముడు ఎవరు తోడు పోవాలి. ఒక్కరికి రాను పోవడానికి బస్సు, ఆటో ఛార్జీలు కలుపుకుంటే అదనంగా రూ.150 ఖర్చవుతుంది. విద్యార్థి, తోడుగా వెళ్లిన వారికి భోజనం ఖర్చు మరో రూ.200 ఖర్చు చేయాల్సి ఉంటుంది. ఈ లెక్కన రోజుకు పరీక్షకు హాజరు కావాలంటే రూ.500 ఖర్చు చేయాల్సిందే.

ఒపిఎస్ అమలు చేసే పార్టీకే మద్దతు : యుటిఎఫ్

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

రాబోయే ఎన్నికల్లో ఉపాధ్యాయ, ఉద్యోగలకు పాత పెన్షన్ విధానం అమలు చేసే వారికే మద్దతు లభిస్తుందని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు హరిప్రసాద్, రాష్ట్ర కౌన్సిలర్ చెంగల్‌రాజు పేర్కొన్నారు. మంగళవారం రాజంపేట పట్టణంలో యుటిఎఫ్ ఆధ్వర్యంలో ముద్రించిన ఓట్ ఫర్ ఒపిఎస్ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ బుక్ లెట్ సిపిఎస్, జిపిఎస్ వల్ల కలిగే నష్టాలను బేరీజు వేసి ఉద్యోగ వర్గాలను, ప్రజలను చైతన్య వంతులను చేసేందుకు దోహదం చేస్తుందని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో ఉపాధ్యాయ, ఉద్యోగ, కార్మిక, పెన్షనర్ల సమస్యలు ప్రధాన అజెండాగా మారనున్నట్లు తెలిపారు. అందువల్ల ప్రధాన పార్టీలు వారి ఆకాంక్షలను పరిగణనలోకి తీసుకోక తప్పదని, ఉద్యోగుల పట్ల చులకనగా వ్యవహరిస్తే తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుందని పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా అనేక రాష్ట్రాలు ఒపిఎస్ దిశగా అడుగులు వేస్తూ వుంటే ఈ రాష్ట్రంలో మాత్రం ఇచ్చిన హామీ అమలు కాక ఉద్యోగులలో తీవ్ర అసంత ృప్తి నెలకొని ఉందని తెలిపారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు వెంకట సుబ్బయ్య, రమణ మూర్తి, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు రమణయ్య, నాయకులు నాగేంద్ర, వినోద్ కుమార్, నరసింహారావు, సాంబ శివరావు, మాధవ మూర్తి, శివయ్య, రామచంద్ర, రవి చంద్ర ప్రసాద్, సి.వెంకట సుబ్బయ్య, వేణుగోపాల్, కృష్ణయ్య, శ్రీనివాసులు, విశ్వనాథ్ పాల్గొన్నారు.

పుస్తకం ఆవిష్కరిస్తున్న యుటిఎఫ్ నాయకులు

అందరికీ ఆర్థిక అక్షరాస్యత అవసరం

- లీడ్ బ్యాంకు జిల్లా మేనేజర్ వెంకటేశ్వరరెడ్డి

ఎల్‌డిఎం వెంకటేశ్వరరెడ్డిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

ప్రజాశక్తి - సంబేపల్లి (రాయచోటి)

ప్రతి ఒక్కరికీ చదువుతోపాటు ఆర్థిక అక్షరాస్యత అవసరమని లీడ్ బ్యాంకు జిల్లా మేనేజర్ వెంకటేశ్వరరెడ్డి అన్నారు. మంగళవారం సంబేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 'ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు' సందర్భంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ఆదేశాల మేరకు ఈ ఏడాది ఈ నెల 26 నుంచి మార్చి ఒకటి వరకు జిల్లా వ్యాప్తంగా ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు నిర్వహిస్తామని చెప్పారు. విద్యార్థులకు చిన్ననాటి నుండే పొదుపు చేయడం అలవాటు చేయాలన్నారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సూచించే ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాన్ని పాఠ్యాంశాల్లో చేర్చితే దేశంలో ఆర్థిక జ్ఞానం విస్తరిం చేందుకు అవకాశం ఏర్పడుతుందన్నారు. ప్రతి కుటుంబానికి తప్పని సరిగా ఒక ఆర్థిక ప్రణాళిక ఉండాలన్నారు. ఆదాయం ఎంత, ఖర్చు ఎంత, పొదుపు ఎంత, ఏవైనా ఆర్థికంగా విపత్కర పరిస్థితులు ఎదురైతే వాటిని ఎలా ఎదుర్కోవాలో ముందుగానే ఆలోచించాలన్నారు. ఆదాయాన్ని మించి ఖర్చు చేయరాదని, పొదుపు చేయగా మిగిలిన డబ్బుని మాత్రమే ఖర్చు చేయాలన్నారు. క్రెడిట్ కార్డు చేతిలో ఉందని ఇష్టారాజ్యంగా దాన్ని గీకడం కూడా సరికాదన్నారు. చాలా మంది ఫోన్ చేసి మరీ అప్పిస్తున్నారని, అవసరం లేకపోయినా అప్పు తీసుకుంటే ఆ డబ్బు దుబారాగా ఖర్చు అవుతుందని తెలిపారు. వ్యక్తిగత సరదాలకు, షికార్లకు అప్పులు చేస్తే తిప్పలు పడాల్సి వస్తుందన్నారు. డబ్బును దాచుకునేటప్పుడు ఎక్కువ వడ్డీని ఇస్తున్నారని ఎవరో ఒకరి దగ్గర పెట్టి మోసపోకూడదన్నారు. ప్రతి బ్యాంకులో ఆర్థిక అక్షరాస్యత గురించి బ్యాంకుకు వచ్చే ప్రజలకు, లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. డిజిటల్ చెల్లింపులు అలవాటు చేసుకోవడం, డిజిటల్ చెల్లింపుల సందర్భంగా మోసపోకుండా అప్రమత్తతతో వ్యవహరించడం తదితర అంశాలలో ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల్లో భాగంగా పాఠశాలలోని 100 మంది విద్యార్థులకు టీ షర్టులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు పాఠశాల మైదానం నుంచి చిత్తూరు-కడప జాతీయ రహదారి మీదుగా ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో 'అనవసర ఖర్చులు తగ్గిద్దాం..ఆర్థిక సాధికారిత సాధిద్దాం', 'సరదాలకు షికార్లకు అప్పు పెనుముప్పు', ' మన చేతుల్లో ఇన్కమ్ ఉన్నప్పుడే -సమాజం మనకు వెల్కమ్ చెప్తుంది', 'విద్యార్థులకు పొదుపు- వారి భవిష్యత్తుకు మలుపు" అంటూ విద్యార్థులు చేసిన నినాదాలు పలువురిని ఆకర్షించాయి. అనంతరం విద్యార్థులు అందరికీ మిఠాయిలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి, అసిస్టెంట్ లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ ఎస్.వన్నూరుబాష, ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్స్ వి.కవిత, పి.సాయిలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జగన్ రాజకీయ లబ్ధికే 'ఆడుదాం ఆంధ్రా' : 'చమర్తి'

ప్రజాశక్తి-రాయచోటి

ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం రాజకీయ లబ్ధి కోసమే ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టారని టిడిపి రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు పేర్కొన్నారు. మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ అరాచకాలతో ఇవాళ మన క్రీడాకారులను కూడా వదలని పరిస్థితి కనపడుతుందన్నారు. ఆంధ్రరాష్ట్ర రంజీ జట్టుకి కెప్టెన్ హనుమ విహారి కూడా ఇవాళ ఈ ప్రభుత్వ అరాచకాలు భరించలేక రాజీనామా చేస్తున్నానని చెప్పారని చెప్పారు. ఈసైకో ప్రభుత్వం చివరికి క్రీడాకారులను కూడా వదలట్లేదు అనేదానికి ఇది ఒక నిదర్శనం అన్నారు. వైసిపి ప్రభుత్వంలో క్రీడాకారులను ప్రోత్సహించిన పాపాన పోలేదన్నారు. సొంత టాలెంట్‌పై ఎదిగిన క్రీడాకారులే, స్వార్థ రాజకీయాల కోసం వైసిపి నాయకుని కుమారుడి కోసం హనుమ విహారి లాంటి ఒక ఉత్తమమైనటువంటి క్రీడాకారుడిని తొలగించడం నిజంగా ఇది చాలా సిగ్గుచేటుగా భావిస్తున్నామని తెలియజేశారు. జగన్ రెడ్డి పరిపాలనలో క్రీడా వ్యవస్థను నీరుగార్చారని వాపోయారు. రాష్ట్ర యువతలో ప్రభుత్వ వ్యతిరేకత ఎక్కువైందని, రానున్న ఎన్నికలలో లబ్ధి పొందడానికి 'ఆడుదాం - ఆంధ్ర' పేరుతో జగన్ రెడ్డి సరికొత్త ప్రచార ఆర్భాటం చేశారన్నారు. అందులోనూ నాసిరకం క్రీడా వస్తువులను ఉపయోగించారని ఎద్దేవా చేశారు. వైసిపి ప్రభుత్వం క్రీడాకారుల భవిష్యత్తుతో చెలగాటమాడుతుందని, ఆంధ్రప్రదేశ్ ప్రతిష్టను దిగజార్చుతున్నారన్నారని, ఉత్తమ క్రీడాకారులను కూడా పొరుగు రాష్ట్రాలకు తరమేస్తుందన్నారు. ఇప్పటికే పెట్టుబడులను పొరుగు రాష్ట్రాలకు తరిమేసి రాష్ట్రంలో నిరుద్యోగం పెంచారన్నారు. క్రికెట్ కెప్టెన్ హనుమా విహారిపై వైసిపి నేతల వ్యాఖ్యలు అర్థరహితం, తక్షణమే క్షమాపణలు చెప్పి తిరిగి అతనికి కెప్టెన్ బాధ్యతలు అప్పగించి రాష్ట్ర క్రీడాభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వీరబల్లి మండల పార్టీ అధ్యక్షులు భాను గోపాల్ రాజు, సర్పంచ్ నాగార్జున ఆచారి, నాగభూషణం నాయుడు, రాజా నాయుడు, బాలకృష్ణ, దుర్గం ఆంజనేయులు, బాలయ్య పాల్గొన్నారు.

వైసిపి పాలనలో అభివృద్ధి శూన్యం

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

వైసిపి ఐదేళ్ల పాలనలో పేద, మధ్యతరగతి, బడుగు, బలహీన వర్గాల జీవన ప్రమాణం అట్టడుగు స్థాయికి చేరుకుందని జనసేన పార్టీ సమన్వయకర్త అతికారి దినేష్ విమర్శించారు. మంగళవారం జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శాండ్, మైన్, వైన్, భూ కబ్జాలకు పాల్పడుతూ వైసిపి శ్రేణులు ఆరాచకాలకు పాల్పడ్డారన్నారు. ప్రశ్నించిన వారిపై దౌర్జన్యాలకు దిగుతూ అక్రమ కేసులు బనాయిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో నియంత పాలన కొనసాగిస్తోందని, ప్రభుత్వం చేతగానితనం వలన రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఇరుక్కుపోయిందని పేర్కొన్నారు. యువత ఉద్యోగ, ఉపాధి లేక పొరుగు రాష్ట్రాలకు, విదేశాలకు వలసలు పోతున్నారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు ప్రభుత్వం తీరని అన్యాయం చేశారన్నారు. వారికి కేటాయించిన కార్పొరేషన్లు నామమాత్రంగా ఉంటూ సబ్ ప్లాన్ నిధులు దారిమళ్లించి నవరత్నాల పథకాలకు కేటాయించారని విమర్శించారు. బుధవారం తాడేపల్లి బహిరంగ సభకు జనసేన కార్యకర్తలు, వీర మహిళలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

కాంగ్రెస్ పార్టీని ఆదరించండి

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

రానున్న ఎన్నికలలో ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీకి మద్దతు పలికి అఖండ మెజార్టీతో గెలిపించాలని నియోజకవర్గ ఇన్‌చార్జి పూల భాస్కర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అనంతపురంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభ విజయవంతం కావడంతో ప్రతిపక్షాల్లో వణుకు పుట్టిందన్నారు. పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే ఇచ్చిన మొదటి గ్యారెంటీ ప్రతి కుటుంబానికి నెలకు రూ.5 వేలు పథకాన్ని ప్రజలు స్వాగతిస్తున్నారని తెలిపారు. బిజెపి ఇచ్చిన ఏ ప్రతి ఏడాది రెండు కోట్ల ఉద్యోగాలు, 140 కోట్ల మంది ప్రజల ఖాతాలలోకి రూ.15 లక్షలు జమ వంటి హామీలు నీటి మూటలు అయ్యాయని తెలిపారు. రాష్ట్రంలో అధికార పార్టీ వైసిపి, గతంలో టిడిపి చెప్పిన హామీలు నెరవేర్చలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ గత అనుభవంతో తను ఇచ్చిన హామీలు 100 శాతం అమలు చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అధికార ప్రతిపక్ష పార్టీలు చెబుతున్న డూప్లికేట్ హామీలు ప్రజలు విశ్వసించడం లేదన్నారు.

చంద్రబాబుతో రాంప్రసాద్‌రెడ్డి, ప్రసాద్‌బాబు

చంద్రబాబును కలిసిన 'మండిపల్లి, ప్రసాద్‌బాబు

ప్రజాశక్తి - రాయచోటి

రాయచోటి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డిని ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎంపిక చేశామని సుగవాసి కుటుంబం సమిష్టి కృషితో రాంప్రసాద్ విజయానికి కృషి చేయాలని చంద్రబాబు నాయుడు అన్నారు. మంగళవారం విజయవాడలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండి పల్లి రాంప్రసాద్ రెడ్డి, సుగవాసి ప్రసాద్ బాబు చంద్రబాబు నాయుడును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన ఇరు కుటుంబాలు సమన్వయంతో ముందుకెళ్లాలని విజయం సాధించే విధంగా కృషి చేయాలన్నారు. పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు.

టిడిపిలో చేరిన డిబిఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షులు ప్రకాష్

ప్రజాశక్తి -పీలేరు

దళిత బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ (డిబిఎస్ఎఫ్) ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు బద్దె భానుప్రకాష్ తెలుగుదేశం పార్టీలో చేరారు. పీలేరు మండలం, బోడుమల్లువారిపల్లిలో మంగళవారం జరిగిన బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమానికి హాజరైన తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గం టిడిపి అభ్యర్థి నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డి సమక్షంలో భాను తెలుగుదేశం పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఏటా జాబ్ కేలండర్, ప్రత్యేక హోదా, ఉద్యోగాల వెల్లువ వంటి మోస పూరిత హామీలిచ్చి తమను మోసం చేసిన జగన్మోహన్ రెడ్డి అసలు స్వభావాన్ని రాష్ట్ర యువత గ్రహించిందన్నారు. జగన్‌పై ఉన్న కోపాన్ని పట్టభద్రులు, విద్యావంతులు ఎమ్మెల్సీ ఎన్నికల్లోనే రుచి చూపారని త్వరలో జరగబోయే ఎన్నికల్లో యువతే జగన్మోహన్ రెడ్డిని ఇంటికి పంపుతారన్నారు. విద్యార్థుల సమస్యలపై గత పదేళ్లుగా అవిశ్రాంత పోరాటం చేస్తున్న భాను ప్రకాష్ తెలుగుదేశం పార్టీలో చేరడం శుభ పరిణామమని, ఆయన రాకతో తమ పార్టీకి యువతలో ఎటువంటి ఇమేజ్ ఉందో స్పష్టం అవుతుందన్నారు. భాను సేవలను పార్టీ అభివృద్ధి కోసం ఉపయోగిం చుకుంటామన్నారు. బద్దె భాను ప్రకాష్ మాట్లాడుతూ యువత సర్వోతో ముఖాభివృద్ధికి చంద్రబాబు నాయుడు అంకిత భావం, నారా లోకేష్ నాయకత్వం, నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పోరాట పటిమను చూసి, వారి అడుగులో అడుగు వేయాలని నిర్ణయించుకుని తెలుగుదేశం పార్టీలో చేరినట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ విధానాలను పెద్ద ఎత్తున వివరించి యువతను చైతన్యవంతుల్ని చేస్తానన్నారు.



కిశోర్ కుమార్‌రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరిన భాను ప్రకాష్

అవార్డు అందుకుంటున్న మిట్స్ కరస్పాండెంట్ విజయ భాస్కర్‌చౌదరి

'మిట్స్' కరస్పాండెంట్‌కు ఎక్సలెన్స్ అవార్డు

ప్రజాశక్తి-మదనపల్లి

మదనపల్లి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్) కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరికి ఎక్సలెన్స్ అవార్డు ఇన్ ఎడ్యుకేషన్ సెక్టార్ అవార్డును అందుకున్నారు. తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ చేతులమీదుగా ఈ అవార్డును అందుకున్నారు. హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో జరిగిన అతిథి జాతీయ తెలుగు మాసపత్రిక దశాబ్ది వేడుకలలో ఈ అవార్డును అందుకున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. ఉన్నత విద్యలో మిట్స్ కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ విజయ భాస్కర్ చౌదరి సాధించిన పరిశోధనలు, విద్య ప్రమాణాలు, సాంకేతిక రంగంలో చేసిన సేవలను గుర్తించి ఈ అవార్డు లభించిందని పేర్కొన్నారు. కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, ప్రిన్సిపల్ డాక్టర్ సి.యువరాజ్, విద్యార్థులు సిబ్బంది తదితరులు కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరికి అభినందనలు తెలియజేశారు.

ఐదేళ్లలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు తప్పనిసరి

ప్రజాశక్తి-వాల్మీకపురం : పుట్టిన బిడ్డ నుంచి ఐదేళ్లలోపు పిల్లలందరికీ పల్స్ పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని నగిరిమడుగు పిహెచ్‌సి డాక్టర్ చౌదరి నయీమ్ అన్నారు. మంగళవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో వైద్య సిబ్బందికి ఆయన అవగాహన కల్పించారు. మండలంలోని చింతపర్తి పిహెచ్‌సి డాక్టర్ మహమ్మద్ వసీం ఆధ్వర్యంలో చింతపర్తి పిహెచ్‌సి నందు వైద్య సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్చి 3వ తేది ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు పోలియో చుక్కలు వేయడం జరుగుతుందన్నారు. మార్చి 3న తప్పిపోయిన పిల్లలను గుర్తించి మార్చి 4, 5వ తేదిలల్లో ఇంటింటికి పర్యటించి, పల్స్ పోలియో చుక్కలు వేయడం జరుగుతుందన్నారు. 5386 మంది చిన్నారులకు పోలియో చుక్కలను వేయడమే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అనంతరం పల్స్ పోలియో చుక్కల గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు సుధాకర్, భానుబి, సిహెచ్‌వో ఇందిర, హెల్త్ ఎడ్యూకేటర్ మహమ్మద్ రఫి తదితరులు పాల్గొన్నారు.

రాజుకు అసెంబ్లీ సీటు కేటాయించాలి

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

టిడిపి ఎస్‌సి సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెస్ రాజుకు అసెంబ్లీ సీటు కేటాయించి దళితుల అభ్యున్నతికి పాటుపడాలని టిడిపి ఎస్‌సి సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మందా శ్రీనివాసులు ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకు లేఖ ద్వారా కోరారు. రాజు రాష్ట్రంలో ఏ దళితుడికి అన్యాయం జరిగినా వారి తరపున పోరాడి అండగా నిలుస్తున్నారని తెలిపారు. దళితులందరూ ఏకమై టిడిపికి మద్దతుగా నిలబడి చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకోవాలని రాజు రాష్ట్రమంతా కలియ తిరుగుతూ ప్రజలను చైతన్యవంతులను చేస్తున్నారని పేర్కొన్నారు. మిగిలిన దళితులు, దళిత నాయకులు కూడా రాజుకు మద్దతుగా నిలబడి ఆయనకు అసెంబ్లీ సీటు కేటాయించే విధంగా చంద్రబాబును కోరి రాజును అసెంబ్లీకి పంపిస్తే ఆయన దళితుల హక్కులపై పోరాడి న్యాయం చేస్తారని తెలియజేశారు.

బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి

మృతి చెందిన కుటుంబాలకు నగదు ఇస్తున్న సాహెబ్

ప్రజాశక్తి-మదనపల్లి

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బాధిత కుటుంబాలకు ప్రభుత్వం రూ.25 వేల ఎక్స్‌గ్రేషియా, ఇంటికో ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చి ఉదారంగా ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్ డిమాండ్ చేశారు. మంగళవారం చీకలబైలు పంచాయతీ కోళ్ళవారిపల్లికి చెందిన సుబ్రహ్మణ్యం ఆచారి, చంద్రయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి ఒక్కక్క కుటుంబానికి రూ.10 వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదంలో ఐదుగురు మృత్యువాత పడటం ప్రభుత్వ హత్యలేనన్నారు. నిరుపేదలైన సుబ్రహ్మణ్యం ఆచారి, చంద్రయ్య కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అందించే నాసిరకం మద్యం సేవించలేక యువత, మద్యం ప్రియులు పక్క రాష్ట్రాలకు వెళుతున్నారని తెలిపారు. ఒక ప్రమాదం ఐదు కుటుంబాలను చిన్నాభిన్నం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం గత ఎన్నికల సమయంలో ఇచ్చిన మద్యపాన నిషేధం అమలు ఎక్కడని ప్రశ్నించారు. మద్య నిషేధం చేసి ఎన్నికలకు వెళ్తామన్న హామీ ఐదేళ్ల వైసిపి పాలన ముగింపునకు వచ్చినా అమలు కాలేదని చెప్పారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రూరల్ మండల అధ్యక్షులు వై.సురేంద్రరెడ్డి, పట్టణ మహిళ అధ్యక్షులు ఈశ్వరమ్మ, మహబూబ్ పీర్, బయ్యారెడ్డి పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం

మండలంలోని చీకలబైలు పంచాయతీ బార్లపల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన శ్రీనాథ్, తిలక్ కుటుంబ సభ్యులను జనసేన పార్టీ మదనపల్లి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గంగారపు స్వాతి, గంగారపు శ్రీవెంకట్ నరేన్ ఆధ్వర్యంలో పరామర్శించారు. అనంతరం శ్రీనాథ్, తిలక్ వారి తల్లి తండ్రులకు ధైర్యం చెప్పి వారికి ఒక్కొక్కరికి రూ.25 వేలు చొప్పున ఆర్థిక సాయం చేశారు. కార్యక్రమంలో లవన్న, సరోజ, రూరల్ ప్రధాన కార్యదర్శి జంగాల గౌతమ్, పట్టణ ప్రధాన కార్యదర్శి గండికోట లోకేష్, రూరల్ ఉపాధ్యక్షులు కుమార్, జనర్దన్, రాజారెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి వరికోళ్ల నాగరాజు, వీర మహిళ సరోజ మూరే రమేష్, ఆంజనేయులు, సుబ్రహ్మణ్యం, మురళి, జెస్వంత్ పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలను పరామర్శిస్తున్న గంగారపు స్వాతి

కమిషనర్‌కు వినతి పత్రం ఇస్తున్న ప్రజలు

మురుగు కాలువను నిర్మించండి

ప్రజాశక్తి-బి.కొత్తకోట

పట్టణంలోని పిటిఎం రోడ్డులో డ్రైయినేజీ కాలువను నిర్మించాలని నగర పంచాయతీ కమిషనర్ పి.ఆర్.మనోహర్‌కు స్థానిక ప్రజలు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ప్రజలు మాట్లాడుతూ డ్రైయినేజీ కాలువలు లేకపోవడంతో మురుగునీరు రోడ్డుపైన ప్రవహిస్తోందని, దోమలు వృద్ధి చెంది అంటు రోగాల బారిన పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. మా సమస్యలను దృష్టిలో ఉంచుకొని వెంటనే డ్రైయినేజీ కాలువను నిర్మించాలని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. కమి షనర్ స్పందించి పిటిఎం రోడ్డును పరిశీలించి అధికా రులతో చర్చించి డ్రైయినేజీ కాలువ నిర్మాణ పనులు చేపడుతామని హామీనిచ్చారు.

బాధితుడికి చెక్కును అందిస్తున్న సాయివికాస్‌రెడ్డి

బాధితుడికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-ఓబులవారిపల్లి

మండలంలోని ముదినేపల్లి దళితవాడకు చెందిన ఇరువురి చిన్నయ్య పక్షవాతంతో చికిత్స పొందుతున్నారు. చికిత్స ఆర్థికంగా ఇబ్బందులు పడుతుండటంతో విషయం తెలుసుకున్న యువనాయకులు ముక్కా సాయివికాస్‌రెడ్డి ముక్కా రూపానందరెడ్డి ఫౌండేషన్ తరుపున రూ.25వేలు ఆర్థిక సాయం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక స్తోమత లేని ఆరోగ్యంతో బాధ పడుతున్న వారిని ఆదుకునేందుకు తాము ఎప్పుడూ ముందుంటామని తెలిపారు. నియోజకవర్గంలో అభాగ్యులను ఆదుకుంటూ తమ దాతృత్వాన్ని చాటుకుంటు న్నారని సాయివికాస్‌రెడ్డి సేవలను గ్రామ ప్రజలు కొనియాడారు. కార్యక్రమంలో తిరుపుల రమణ, చెంగయ్య, విష్ణు, ముక్కావారిపల్లి సర్పంచ్ ఆరవ శ్రీధర్, ప్రేమ్‌కుమార్, పసుపులేటి, సుబ్రమణ్యం, సాంబ రమణరాజు పాల్గొన్నారు.

మంత్రి పెద్దిరెడ్డిని కలిసిన జడ్‌పిటిసి

ప్రజాశక్తి-గుర్రంకొండ

విజయవాడలో నిర్వహించిన వైసిపి మండల కన్వీనర్ల సిద్ధం సమా వేశంలో మండల జడ్‌పిటిసి సమీఉన్ ముక్తియార్ పాల్గొన్నారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డి ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి కలిసి మండలంలోని పలు అభివృద్ధి పనులపై సమీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో కార్యకర్తలు, నాయకులు ఎన్నికలకు సిద్ధం కావాలని సూచించారని అన్నారు. ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలే ఆయుధంగా మలుచుకొని వాటిని వివరిం చాలని చెప్పారు. జగన్మోహన్‌రెడ్డి సిఎం కాబోతు న్నారని ఎక్కడ గాని అభివృద్ధికి ఆటంకం లేకుండా జరుగు తాయని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మండల నాయకులు జ్యోతిరెడ్డి పాల్గొన్నారు.

'నల్లారి'తో.. ముస్లిం నాయకులు

కలకడ : మండల కేంద్రమైన కలకడకు చెందిన టిడిపి ముస్లిము మైనార్టీ నాయకులు పీలేరు ఎమ్మెల్యే అభ్యర్థి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సంధ్బంగా వారు మాట్లాడుతూ పీలేరు నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా టికెట్ దక్కడంపై హర్షం వ్యక్తం చేసి శుభాకాంక్షలు తెలిపామని అన్నారు. రానున్న ఎన్నికలలో నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించు కుంటామని తెలిపారు. కిషోర్‌కుమార్‌రెడ్డిని కలిసిన వారిలో మండలంలోని కలకడ టౌన్ ఇన్‌ఛార్జి వై.జిలానిబాషా, మండల మైనార్టీ సోదరులు ఇంతియాజ్ భాషా, ఇర్ఫాన్ అహ్మద్, కరీముల్లా బాషా, జిరాక్స్ అలీ, ఖాజా హుస్సేన్, జాఫర్ హుస్సేన్, ఇర్షాద్‌అలీ, నౌషద్, మున్వర్, జిలానిబాషా, హీరో హెూండా షోరూం యజమాని సుకూర్ అహ్మద్‌లు ఉన్నారు.

నేడు 'వైఎస్ఆర్ ఆసరా'

ప్రజాశక్తి-ములకలచెరువు

మొలకలచెరువు వ్యవసాయ మార్కెట్ యార్డులో బుధవారం వైఎస్ఆర్ ఆసరా పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపిపిసాయిలీల ఉమా మహేష్, ఎంపిడిఒ పోలప్ప మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి ఆధ్వ ర్యంలో మండలంలోని డ్వాక్రా మహిళలకు వైఎస్ఆర్ ఆసరా చెక్కు పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎంపిటిసి సభ్యులు, సర్పంచ్‌లు, ప్రత్యేక అహ్వానితులు, కో-ఆప్షన్ సభ్యులు, మండల స్థాయి అధికారులు, సచివా లయ సిబ్బంది, సచివాలయ కన్వీనర్లు, స్కూల్ కమిటీ చైర్మన్‌లు, వాలంటీర్లు పాల్గొనాలని సూచించారు.

'అధికార పార్టీ వారికే పట్టాలవుతున్నాయి'

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

అధికార పార్టీ నాయకులకు ప్రభుత్వ భూములనే అధికారులు పట్టా భూములుగా మారుస్తున్నారని సిపిఎం పట్టణ కార్యదర్శి ఏసుదాసు అన్నారు. మంగళవారం స్థానిక మాస్టర్ పాయింట్ వద్ద ఆయన విలేకరులతో మాట్లాడుతూ దశాబ్దాల కాలం నుండి ప్రజల తరపున పోరాటాలు చేస్తూ పేదవారికి ప్రభుత్వ భూమిని పంచాలని అనేకసార్లు ప్రభుత్వ అధికారుల ద తీసుకువెళ్లినా పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ప్రస్తుత నిత్యవసరల ధరలు చూస్తే పేద, మధ్య తరగతి ప్రజలు ఆకలితో అలమటిస్తున్నారన్నారు. బియ్యం బస్తా 50 కిలోలు రూ.3500 నుండి రూ.4000 వరకు ఉందన్నారు. ఈ పరిస్థితి రావడానికి ప్రభుత్వాల తప్పిదమే ప్రధాన కారణమన్నారు. అన్ని వర్గాల ప్రజలకు భూ పంపిణీ చేసి ఉంటే ప్రజలకు ఇన్ని సమస్యలు వచ్చేవి కావన్నారు. ప్రస్తుతం భూమి ఉన్నవారు అనేక కారణాలచే భూములను అమ్మడం జరుగుతోందన్నారు. పండించే వారికి, శ్రమజీవులకు, రైతు కూలీలకు భూమిని పంచి ప్రజల అవసరాలు తీర్చాలని సిపిఎం డిమాండ్ చేస్తోందన్నారు. అనేక సర్వే నెంబర్లలో కబ్జాలకు గురవు తున్న ప్రభుత్వ భూములను రెవెన్యూ అధికారులు కాపాడాలని కోరారు. ప్రభు త్వం అర్హులైన ప్రతి ఒక్కరికి భూమిని పంచాలని కోరారు. కార్యక్ర మంలో దాసరి విజయ్, ఆంజనేయులు, దివాకర్, అభిలాష పాల్గొన్నారు.

LOSS OF DOCUMENTS

I Nalipi Masthan S/O Nalipi Venkataramana, #3-39, Bandameedapalli village, thurakapalli panchayathi, Peddamandem mandalam, annamaiah dist. AP-517297, Here with declare that I have lost original sale deed documents bearing no's, 960/2015 & 188/2012 at my house shifting, if any one found please contact above address. Today onwards I used to certificates copies sale deed documents for my property transaction.If any one found and used that above original documents become illegal and void transaction and my self taking loan from "VERITAS FINANCE" Rayachoty Branch by pledging my C/Copy of sale deed Doc.No: 960/2015 & 188/2012.

మహారాజశ్రీ నందలూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P.No:26/2023 in O.S.No:189/2020

బండి సుబ్బరాయుడు తండ్రి సీతయ్య, గంగిరెడ్డి పాలెం, రాజంపేట టౌన్ & మండలం,అన్నమయ్య జిల్లా.

...డిక్రీ హెూల్డర్/ పిటీషనర్

వర్సెస్

ముద్దపాటి రామాంజమ్మ, భర్త జయరమయ్య, బావికాడపల్లి (గ్రా) తిప్పాయపల్లి పోస్ట్, పుల్లంపేట, మండలం, అన్నమయ్య జిల్లా.

...జడ్జిమెంట్ డెబ్టార్/ రెస్పాండెంట్

డిక్రీ హెూల్డర్ నీ పైన E.P దాఖలు చేసి,E.P షెడ్యూల్ భూములు వేలం వేసి డిక్రీ అయిన E.P మొత్తం వసూలు కోసం దాఖలు చేసి ఉన్నారు. సదరు కేసు వాయిదా 04.03.2024 తేదీ ఉదయం 10.30 గంటలకు మీరుపై కోర్టులో హాజరై మనవి చేసుకోవలెను. లేనంతట శ్రీ కోర్టు వారు మీ పరోక్షమందు తీర్మానించబడునని ఖండితంగా తెలపడమైనది.

//బై ఆర్డర్ ఆఫ్ ది కోర్ట్//

జి. రామచంద్ర, బి.కాం.,బి.ఎల్.,

D.Hr పరం అడ్వకేట్,

రాజంపేట.

వంద శాతం పోలియో చుక్కలను పూర్తి చేయాలి

ప్రజాశక్తి-నందలూరు

సున్నా నుంచి ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు వంద పోలియో చుక్కలను వేయాలని మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధి కారి డాక్టర్ శరత్‌కమల్ పేర్కొన్నారు. పిహెచ్‌సిలో పల్స్ పోలియో కేంద్రాల సిబ్బందికి శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శరత్ కమల్ మాట్లాడుతూ పల్స్ పోలియో కేంద్రాలు గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు, దేవాలయాల్లో నిర్వహించాలని పేర్కొ న్నారు. పోలియో చుక్కలు వేయు విధానం, టాలీ సీడ్స్ పూరించు విధానం, పిల్లల ఎడమ చేతి చిటికెన వేలుకు గుర్తు, క్యూ లైన్ పాటించడం గురించి వివరించారు. మార్చి 3న ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమం పోలియో కేంద్రాలలో నిర్వహిస్తామన్నారు. నాలుగు, ఐదవ తేదీలలో కేంద్రా లకు రాని పిల్లల కొరకు ఇంటింటికి వెళ్లి పోలియో చుక్కలు వేయాలని తెలి పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కార్తీక్ విశ్వనాథ్, ఎంపిడిఒ శేఖర్ నాయక్, ఎంఇఒ అనంతకృష్ణ, సూపర్వైజర్ సునీతమ్మ, పి హెచ్ ఎన్.శైలజ, సిహెచ్ఒ వెంకటనారాయణ, ఎఎన్ఎంలు, ఎంఎల్ హెచ్‌పిలు, ఆశాలు, టీచర్స్, వాలంటీర్లకు శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో సూపర్వైజర్ సునీల్, లక్ష్మయ్య, హెల్త్ అసిస్టెంట్లు పాల్గొన్నారు. **పుల్లంపేట :** మండల కేంద్రంలోని పిహెచ్‌సిలో స్థానిక వైద్యాధికారులు డాక్టర్ మనోజ్ చంద్ర, డాక్టర్ సానేశేఖర్ ఆధ్వ ర్యంలో మార్చి 3న నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమంపై వైద్య సిబ్బందికి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పిహెచ్‌సి పరిధిలో 50 పల్స్ పోలియో బూత్‌లు, ఐదు బూట్లు, ఒక మొబైల్ పాయింట్, ఒక ట్రాన్సిట్ పాయింట్లుగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పిల్లల తల్లిదండ్రులు పిల్లలను పల్స్ పోలియో కేంద్రం వద్దకు తీసుకువచ్చి కచ్చితంగా పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్లు నిర్మల, జయలక్ష్మి, హరోహరమ్మ, వి.కుమారి, పి.మహేష్, సుబ్బా రెడ్డి వైద్య సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమంలో వ్యాక్సినేటర్లు, ఎఎన్ఎంలు, ఎంఎల్ హెచ్‌పిఒలు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

నందలూరు: పల్స్ పోలియోపై అవగాహన కల్పిస్తున్న వైద్యులు

ఓటు మన ప్రాథమిక హక్కు : టిడిపి

ఓట్ ఫర్ సిబిఎన్ కార్యక్రమంలో టిడిపి నాయకులు

ప్రజాశక్తి-రైల్వేకోడూరు

ఓటు మన ప్రాథమిక హక్కు అని టిడిపి మహిళా నాయకులు నగిరిపాటి రేవతి అన్నారు. మంగళవారం టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్‌బాబు ఆదేశాల మేరకు నియోజకవర్గ ఇన్‌ఛార్జి కస్తూరి విశ్వ నాథ నాయుడు, తెలుగు యువత, టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పట్టణంలోని పలు డిగ్రీ కళాశాలలో మై ఫస్ట్ ఓట్ ఫర్ సిబిఎన్ కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా రేవతి మాట్లాడుతూ 18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటును నమోదు చేసుకోవాలన్నారు. ఓటర్ల జాబితాలో తమ పేర్లు ఉన్నాయో లేదో సరిచూసుకోవాలని, ఓటు మన జన్మహక్కు అని అన్నారు. ఖచ్చితంగా ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోని రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే మంచి నాయకుడిని ఎన్నుకోవాలని తెలిపారు. ఉద్యోగ, ఉపాధి అవకా శాలు, నూతన పరిశ్రమలు తీసుకువచ్చే నాయకుడిని, విజన్ ఉన్న నాయ కులను గెలిపించుకుందామని అన్నారు. ఓటు వేసే ముందు ఒక్కసారి ఆలోచించాలని, దొంగలను దోపిడీ దారులను ఎన్నుకుంటే రాష్ట్రం రావణ కాష్టంగా మారుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో రైల్వే కోడూరు మండల పార్టీ అధ్యక్షులు కొమ్మ శివ, మై ఫస్ట్ ఓట్ ఫర్ సిబిఎన్ సభ్యులు రమేష్, బుంగటావుల రాజశేఖర్, బాలు ఇందిరమ్మ, రాజంపేట పార్లమెంట్ మహిళా కార్య నిర్వహణ కార్యదర్శి సయ్యద్ మెహతాజ్, రైల్వే కోడూరు నియోజకవర్గ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు ఆకేపాటి సుకుమార్ రెడ్డి, మండల టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు శివకుమార్‌లు పాల్గొన్నారు.

ఎన్నికల విధుల్లో అప్రమత్తంగా ఉండాలి : డిఎస్‌పి

ప్రజాశక్తి-కలికిరి

ఎన్నికల నేపథ్యంలో పోలీస్ అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని డిఎస్‌పి మహబూబ్‌బాషా పోలీస్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలికిరి జెఎన్‌టియు కళాశాలలో ఎన్నికల విధులు నిర్వహణపై పోలీసులకు రెండు రోజులపాటు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికల కోడ్ వచ్చినప్పుడు పోలీసుల చేపట్టే విధులు, బాధ్యతలపై శిక్షణ ఇచ్చారు. ఫ్లయింగ్ స్క్వాడ్ విధులు ఎలా ఉంటాయో, చెక్ పోస్ట్ వద్ద ఎలా అప్ర మత్తంగా వ్యవహరించాలో, ఎంసిసి సమయంలో పోలీసులు ఎలా ఉండాలో పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమావళికి తెలిపారు. ఎన్నికలు ప్రశాంత వాతా వరణంలో జరిగేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. గ్రామాలో ఎలాంటి ఘర్షణలు, నిఘా పటిష్టం చేయాలన్నారు. కార్యక్రమంలో కలికిరి సిఐ ఆర్.మోహన్, పీలేరు సిఐ మోహన్ రెడ్డి, వాయల్పాడు సిఐ పులిశేఖర్, శ్రీనివాసులు, ఎస్ఐలు, ఎఎస్ఐలు, పిసిలు, హోంగార్డులు పాల్గొన్నారు. **రాజంపేట అర్బన్ :** త్వరలో జరగనున్న రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ప్రతి ఒక్క పోలీసు సిబ్బంది డేగ కళ్ళు నిఘా పెట్టి పని చేస్తూ ఎప్పటికప్పుడు ఉన్నత అధికారులకు సమాచారాన్ని అందిస్తూ ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహిం చేందుకు ఇప్పటి నుంచే పక్కాగా ప్రణాళికలతో ముందుకు సాగాలని రాజంపేట ఎన్నికల అధికారి టి.మోహన్ రావు, రాజంపేట డిఎస్‌పి వివిఎన్ కే చైతన్య రాజంపేట సబ్ డివిజన్లోని పోలీసు సిబ్బందికి సూచించారు. స్థానిక జిఎంసి కళ్యాణ మండపంలో రాజంపేట సబ్ డివిజన్లోని పోలీస్ సిబ్బందికి ఎన్నికల విధులు, నిబంధనలపై రెండు రోజులు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించి ఎన్నికల విధులపై పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం పవర్ ప్రజెంటేషన్ ద్వారా ఎన్నికల విధులు, నియమ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆర్డీవో టి.మోహన్ రావు మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ నిబంధనలు తూచా తప్పకుండా పాటిస్తూ పోలీసులు, ఎన్నికల సిబ్బంది ఐక్యమత్యంతో పని చేసినప్పుడే ఎన్నికలు ప్రశాంతంగా జరుగుతాయని చెప్పారు. అలాకాకుండా ఈగోలకు పోతే ఎక్కడో ఒక చోట పొరపాటు జరిగే అవకాశం ఉందని వివరించారు. ముఖ్యంగా ఐడి కార్డులను అందరు వేసుకోవాలన్నారు. అబ్జర్వర్లకు ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తూ సమన్వయంతో పని చేస్తే ఎన్నికలు తప్పకుండా ప్రశాంత వాతావరణంలో జరిగి విజయవంతం అవుతాయని అన్నారు. ముఖ్యంగా ఎన్నికలను స్వేచ్ఛాయిత వాతావరణంలో జరిపేందుకు ప్రతి పోలీసు సిబ్బంది తన వంతు కృషి చేయాలని తెలిపారు. ఎన్నికల్లో అభ్యర్థుల ప్రచార తీరును ఎన్నికల సంఘం ఎప్పటికప్పుడు నిఘా కళ్లతో గమనిస్తుందని, జన సమీకరణ, గొడవలు, అక్రమాలు తదితరాలను డేగ కళ్ళతో పరిశీలించేందుకు అధునాతన నిఘా కెమెరాలు కూడా అమలు చేస్తామని తెలిపారు. ముఖ్యంగా సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి అక్కడ తీసుకోవాల్సిన జాగ్రత్తలను పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు. అదే విధంగా రౌడీ షీటర్ లను ముందస్తుగానే స్టేషన్కు పిలిపించి వారికి కౌన్సిలింగ్ ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ మద్దయ్య ఆచారి, మన్నూరు సిఐలు మంజునాథ రెడ్డి, రవీంద్రనాథ్ తో పాటు సబ్ డివిజన్లోని అన్ని మండలాలకు చెందిన ఎస్సైలు, హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుల్, హెూంగార్డులు, ఇతర పోలీస్ సిబ్బంది, తహసిల్దార్ ఇన్బు నాదన్, సిసి కిరణ్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



కలికిరి: పోలీసులకు శిక్షణ ఇస్తున్న డిఎస్‌పి మహబూబ్‌బాషా

పేదలకు వరం 'జగనన్న ఆరోగ్య సురక్ష'

కార్యక్రమంలో మాట్లాడుతున్న వైస్ ఎంపిపి రమణారెడ్డి

ప్రజాశక్తి-రామసముద్రం

జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరంలాంటిదని వైఎస్ ఎంపిపి రమణారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష రెండవ విడత కార్యక్రమాన్ని మండలంలోని కుదురుచీమనపల్లి సచివా లయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైస్ ఎంపిపి రమణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్య సమస్యలు ఉన్నవారిని వైద్య శిబిరాలకు తీసుకురావడం, ప్రభుత్వ వైద్యుల ఆధ్వర్యంలో పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేయడం ఈ కార్య క్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. మెరుగైన వైద్యం అవసరం ఉన్నవారిని ఉన్నత ఆస్పత్రులకు పంపించి వైద్య చేయిస్తారని చెప్పారు. రోగి పూర్తిగా కోలుకునే వరకు ఆరోగ్యమిత్ర, ఎఎన్ఎంల పర్యవేక్షణ ఉంటుందని చెప్పారు. ఇలాంటి గొప్ప కార్యక్రమాలను దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయ డం లేదని, ఒక్క ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మాత్రమే చేస్తోందని తెలిపారు. ప్రజలకు మెరుగైన వైద్యాన్ని ఉచితంగా, వేగంగా అందించాలనే గొప్ప లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పనిచేస్తుండటం వల్లే వైద్య, ఆరోగ్య రంగంలో కనీవిని ఎరుగని సంస్కరణలు ప్రవేశ పెట్టారని అన్నారు. ఈ అవకాశాన్ని ప్రజాలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ నారాయణస్వామి, సర్పంచ్ శ్రీనివాసులురెడ్డి, డాక్టర్ ప్రత్యుష , లక్ష్మీనారాయణ స్వామి పాల్గొన్నారు.

పోలీసుస్టేషన్‌కు చేరిన ఇంటర్ ప్రశ్నపత్రాలు

ప్రజాశక్తి-నిమ్మనపల్లె

మార్చి 1 నుంచి జరిగే ఇంటర్మీడియట్ పరీక్ష ప్రశ్నపత్రాలు మంగళవారం నిమ్మనపల్లె పోలీస్ స్టేషన్ చేరాయి. జిల్లా కేంద్రంలోని డిఐఒ కార్యాలయం నుంచి ప్రత్యేక వాహనంలో వచ్చిన మూడు సెట్ల ప్రశ్నా పత్రాలను నిమ్మనపల్లె ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్, పరీక్షల ముఖ్య నిర్వహణ అధికారి రాధాకృష్ణయ్య, డిపార్ట్‌మెంటల్ అధికారి రెడ్డప్పరెడ్డితో కలిసి స్థానిక పోలీస్ స్టేషన్‌లో భద్రపరిచారు. మార్చి 1 నుంచి 15వ తేదీ వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగుతాయని, పరీక్ష రాసే విద్యార్థులు ఉదయం 8.30 గంటలకే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. పరీ క్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగు తాయని అన్నారు. నిమ్మనపల్లె ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి 171 మంది ప్రథమ సంవత్సరం,179 మంది ద్వితీయ సంవత్సరం విద్యార్థులు పరీక్షకు హాజరవుతున్నట్లు చెప్పారు. మండలంలోని రెడ్డివారి పల్లె మోడల్‌స్కూల్, కెజిబివి విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారని తెలిపారు.

పోలీస్‌స్టేషన్‌లో ఇంటర్ ప్రశ్నపత్రాలను భద్రపరుస్తున్న ప్రిన్సిపల్

DOCUMENT MISSING

I, Peddireddi Venkatalakshmi, W/o P Venugopal Reddy, residing of Piler, Annamaiah (D.T.), A P., Pin: 517214. Here by declare that i have missing my original link document, vide DOCUMENT NO. **6BK 4/2012,** dated: 19-01-2012 While i was travelling in Auto from my house to Piler Sub-Registrar Office. If any one found please contact me at above addrass or call. Mobile No. **8790707045.**

మృతుల కుటుంబాలకు పరామర్శ

రామాపురం : రామాపురం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన గంగాభవాని, వినీత భౌతికయాలకు మంగళవారం సర స్వతి పల్లె గ్రామంలో మాజీ ఎమ్మెల్యే గడికోట మోహ న్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పిం చారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామ ర్శించి కుటుంబ సభ్యులకు అండగా ఉంటా మని భరోసానిచ్చారు. ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందిస్తామని ఓదార్చారు. ఆయన వెంట మాజీ ఎంపిపి ప్రభాకర్‌రెడ్డి, లక్కిరెడ్డిపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాథ్ రెడ్డి, జడ్‌పిటిసి మాసన వెంకట రమణ, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు నాగభూషణ్ రెడ్డి, సరస్వతిపల్లి సర్పంచ్ మునీర్ బాషా, రాచపల్లి సర్పంచ్ వెంకటరెడ్డి, వైసిపి రాష్ట్ర యువజన విభా గం జనరల్ సెక్రెటరీ సూరం వెంకట సుబ్బా రెడ్డి, సింగల్ విండో అధ్యక్షులు పెద్ద రెడ్డి ఆదినారాయణ రెడ్డి, వైస్ ఎంపిపి రవిశంకర్ రెడ్డిలు ఉన్నారు.

శివాజీనగర్ ఎస్‌టి కాలనీవాసులు

ఆధార్ కార్డులు లేని ఎస్‌టి కాలనీ వాసులు

ప్రజాశక్తి-పుల్లంపేట

మండల పరిధిలోని బాలిరెడ్డిపల్లి పంచాయతీ శివాజీనగర్ ఎస్‌టి కాలనీలో నివాసమున్న 15 మందికి ఆధార్‌కార్డులు లేక ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు రావటం లేదని వ్యవసాయ కార్మికసంఘం జిల్లా అధ్యక్షులు యం.జయరామయ్య తెలిపారు. గ్రామంలో తల్లి , పిల్లలకు ఆధార్ కార్డు లేక పిల్లలను ప్రభుత్వ స్కూల్‌కు పంపాలన్న ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. తక్షణమే సంబంధిత అధికారులు కాలనీని సందర్శించి ఆధార్‌కార్డులు వచ్చేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతామని పేర్కొన్నారు.

రేపు ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి-పెద్దమండ్యం

మండలంలోని కలిచర్ల రెవిన్యూ గ్రామ పరిధిలో వెలసిన మౌలాకాపహాడ్‌లో శ్రీ వెంకటేశ్వర అరవింద కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటే వైద్య శిబిరం నిర్వహించబడునని మౌలాకపహాడ్ సొసైటీ చైర్మన్, కడప అమీన్‌పీర్ దర్గా పీఠాధిపతి పీరుల్లా హుస్సేనీ తెలిపారు. రాత్రి సమయంలో గంధం, ఊరేగింపు నిర్వహిస్తారని చెప్పారు. భక్తుల సౌకర్యం కోసం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తామన్నారు. ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంఇఒలు

ఉచిత ప్రవేశాలకు దరఖాస్తులు

ప్రజాశక్తి-గాలివీడు

2024-25 విద్యా సంవత్సరానికి ప్రయివేట్ విద్యాసంస్థల్లో 25శాతం ఉచిత ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారులు పి.నాగరాజు, వి.శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం ప్రయివేట్ పాఠశాలల్లో ఉచిత ప్రవేశాలకు సంబంధించి గోడపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యాహక్కు చట్టంలో భాగంగా 1వ తరగతిలో 25 శాతం మంది అర్హులైన పిల్లలకు ఉచిత ప్రవేశాలు కల్పించడంలో కోసం ఈ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని తెలిపారు. 2024 ఫిబ్రవరి 23 నుంచి మార్చి 14 వరకు గ్రామ, వార్డు సచివాలయాల్లో ఉచితంగా దరఖాస్తులను cse.ap.gov.in వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ చేసు కోవాలని చెప్పారు. లాటరీ పద్ధతిలో అడ్మిషన్లు జరుగుతాయని అన్నారు. ఈ ఉచిత ప్రవేశాలకు సామా జికంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలు, దారిద్ర రేఖకు దిగువనున్న కుటుంబాలు, బిపిఎల్ కుటంబాలు, భూమిలేని వ్యవసాయ కూలీలు,విభిన్న ప్రతిభావంతులు, ఎస్‌సి, ఎస్‌టి విద్యార్థులు అర్హులని తెలిపారు.

టిడిపి నాయకులతో కలిసి పర్యటిస్తున్న జయచంద్రారెడ్డి

నేడు జయహో బిసి బహిరంగ సభ

ప్రజాశక్తి-ములకలచెరువు

రాయచోటిలో జరిగే జయహో బిసి బహిరంగ సభను విజయ వంతం చేయాలని టిడిపి తంబళ్లపల్లె అభ్యర్థి దాసరిపల్లి జయచంద్రరెడ్డి పిలుపు నిచ్చారు. మంగళవారం ములకలచెరువు, బి కొత్తకోట మండలాల్లో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయచోటిలో జిల్లా స్థాయి జయహో బిసి బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సభకు తంబళ్లపల్లి నియోజకవర్గంతో పాటు రాజంపేట పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాల నుంచి నాయకులు, కార్యకర్తలు, గ్రామ కమిటీ అధ్యక్షులు, అభిమానులు తప్పక హాజరు కావాలని కోరారు.

పనులు నాణ్యతతో పూర్తి చేయాలి

పులివెందులరూరల్ :స్థానిక మెయిన్ బజార్‌లో జరుగుతున్న బోలె వార్డు పనులను మున్సిపల్ వైసిపి ఇన్‌ఛార్జి మనోహర్‌రెడ్డి, కమిషనర్ రమణారెడ్డి, కౌన్సిలర్ కోడి రమణ, అధికారులు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వార్డులో వేసిన డ్రెయినేజీ, జరుగుతున్న పనులను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రెయినేజీ మ్యాన్‌హోల్స్ హెచ్చుతగ్గులు లేకుండా రోడ్డుకు సమానంగా ఉండేలా చూడాలన్నారు.

అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు : ఎపిడి

ప్రజాశక్తి - సింహాద్రిపురం

విధి నిర్వహణలో సిబ్బంది అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి చట్టం అడిషనల్ పీడీ చల్ల నాగరత్నమ్మ హెచ్చరించారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయ ఆవరణలో మంగళ వారం ఉపాధి పనులపై ఓపెన్ ఫోరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్షేత్రస్థాయిలోని సిబ్బంది ప్రజలకు అవసరమైన పనులు చేపట్టాలని సూచించారు. కూలీలకు వంద రోజులు పనులు కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో డిస్ట్రిక్ విజిలెన్స్ అధికారి రామాంజనేయరెడ్డి, సీనియర్ క్వాలిటీ కంట్రోల్ అధికారి విజయభాస్కర్, ఎంపిడిఒ సల్మాన్ రాజ్, పిఆర్ ఎఇ ఉదయ్‌కుమార్‌రెడ్డి, ఎపిఒ జయభారతి, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్‌అసిస్టెంట్లు పాల్గొన్నారు.

మాలమహానాడు ఉపాధ్యక్షులుగా వెంకటస్వామి

ప్రజాశక్తి-వాల్మీకిపురం

మాలమహానాడు ఉమ్మడి చిత్తూరు జిల్లా ఉపాధ్యక్షులుగా మల్లిగారి వెంకటస్వామి ఏక గ్రీవంగా ఎన్నిక య్యారు. మంగళ వారం మాల మహా నాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యమలా సుదర్శన్ చేతుల మీదుగా ఆయన నియా మక పత్రా న్ని అందు కున్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ మాలల సమ స్యలపై రాజీలేని పోరాటం చేస్తామని, రాష్ట్రంలో మాలలపై జరుగుతున్న దాడు లను అరికట్టేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మనోహర్, చంద్రయ్య, శివయ్య, సుధాకర్, వీరభద్రయ్య పాల్గొన్నారు.



నియామక పత్రం అందుకుంటున్న వెంకటస్వామి